
శాంతినగర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్


చిన్నారులతో సభకు..


సభలో సెల్ఫీ తీసుకుంటున్న యువకులు


కళాకారుల పాటలకు ఉత్సాహంగా నృత్యం చేస్తున్న యువకులు


కొల్లాపూర్ లో నిర్వహించిన సభలో కళాకారుల పాటలకు డ్యాన్స్ చేస్తున్న ట్రాన్స్‌జెండర్

## గులాబీల జెండలమ్మ పాటకు

# హోరెత్తిన సభా ప్రాంగణం

కోడేరు నవంబర్ 19 : కొల్లాపూర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ప్ర జా ఆశీర్వాద సభలో కళాకారుని మధుప్రియ పాడిన గులాబీల జెండలమ్మ రామక్క పాటకు సభా ప్రాంగణంలో ఉన్న ప్రజలు కేరింతలు కొడుతూ హోరెత్తారు. గాయని మధుప్రియ పాట పాడుతున్న అంతసేపు మహిళలు యువకులు రైతులు వివిధ వర్గాల ప్రజలు గులాబీ కండువాలు జెండాలు ఊపుతూ సభలో నృత్యాలు చేశారు. ప్రజా ఆశీర్వాద సభా వేదిక పైకి సీఎం కేసీఆర్ రాగానే ప్రజలు చప్పట్లతో ఈలలతో కేరింతలు కొట్టారు. సీఎం కేసీఆర్ ప్రసంగిస్తుండగా మధ్య మధ్యలో యువకులు మహిళలు పెద్దఎత్తున జై తెలంగాణ అంటూ జై కెసీఆర్ అంటూ నినాదాలు చేశారు. కళాకారుల ఆటపాటలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకు న్నాయి.


కొల్లాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో గులాబీల జెండాలమ్మ పాటకు కేరింతలు కొడుతున్న ప్రజలు


పాట పాడుతున్న బిత్తిరి సత్తి

## ఉర్రూతలూగించిన సాంస్కృతిక కార్యక్రమాలు

తిమ్మాజిపేట, నవంబర్ 19 : నాగర్‌కర్నూల్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ టీవీ యాంకర్లు బిత్తిరి సత్తి, సావిత్రీల ఆటాపాటలు, మాటలు ప్రజలను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా సీఎం కేసీఆర్ గత పదేండ్లలో చేసిన అభి వృద్ధి, పథకాలను వారు తమ యాసతో చక్కగా వివరించారు. కేసీఆర్ మరోసారి ఎందుకురావాలో వారు తెలియజేశారు.

- ❖ బిత్తరి సత్తి మాట..పాటలకు జనం కేరింతలు కొట్టారు.
- ❖ గాయడుకు సందీప్ పాటలు..కళాకారుల నృత్యాలుకు జనం స్టేప్పులేశారు.
- ❖ రామక్క...రాజిగో..రాజిగో..రామ రామ ఉయ్యాలో డప్పుల మీద నిప్పుల దండోరా లాంటి పాటలు జనాన్ని ఉషారేత్తించాయి.. కారు గుర్తుకు ఓటెయాలి ..కేసీఆర్ మళ్లీ రావాలంటూ పాడిన పాట సభకు హైలైట్‌గా నిలిచింది.
- ❖ సభకు రెండు గంటల ముందే హాజరైన జనానికి కళాకారుల పాటలు కట్టిపడేశాయి. సభకు భారీగా జనం రావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొన్నది

### మా పెద్ద కొడుకును సూడనీక వచ్చిన..



మా పాలిట పెద్ద కొడుకైన సీఎం కేసీఆర్‌ను సూడనీక వచ్చిన. ఆయన అందిస్తున్న పింఛన్‌తో మాకు ఎంతో ఆదెరువుగా ఉంది. మరోసారి ఆయన గెలిస్తే పింఛన్ ఐదు వేలు ఇస్తనని చెప్పుడు చాలా గొప్పది. కాంగ్రెస్‌పాలనలో మాకు పింఛన్ 200 మాత్రమే వచ్చేయి. ఆ పైసలు మాకు ఏమాత్రం సరిపోకపోయేవి. ఇప్పుడు ఇస్తున్న రెండు వేల పింఛన్‌తో హాయిగా ఉన్నాం.

**- వంకేశ్వరం పార్వతమ్మ, జేపల్లి , చారకొండ మండలం**

### సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి



కల్వకుర్తి పట్టణానికి సీఎం కేసీఆర్ రాకతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ విజయం ఖాయమైంది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి లక్షా యాభై వేల ఎకరాలకు సాగు నీరందిస్తానని చెప్పడంతోసీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని మరోసారి రుజువైంది. నిత్యం ప్రజలలో ఉండే జైపాల్ యాదవ్‌ను ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం

**- ఈదుల్ల రాములయ్య, అన్నె బోయిన్‌పల్లి, మాడ్గుల మండలం**

### సార్ రాకతో జోష్..



కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రావడంతో నాయకుల్లో కొత్త జోష్‌ను నింపింది. ఆయన ప్రసంగంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయంగా మారింది. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతోప్రతి పక్షాలకు గుబులు పుట్టింది. బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని సీఎం కానుకగా అందిస్తాం.

**- కొమ్ము ప్రసాద్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు, ఆమనగల్లు.**

### పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్న దేవుడు కేసీఆర్



పింఛన్ ఇచ్చి మాలాంటోళ్లను ఆదుకుంటున్న దేవుడు సీఎం కేసీఆర్. గతంలో కాంగ్రెసోళ్లు రూ.200 పింఛన్ ఇచ్చేవారు. ఆపైసలు మాకు దేనికి సరిపోయేది కాదు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక 200 ఉన్న పింఛన్‌ను రూ.2వేలు చేసిన దేవుడు. ఈసారి కేసీఆర్ మళ్లీ గెలిస్తే రూ.5వేలు ఇస్తానంటున్నాడు. అందుకే ఈ సారి కూడా మా ముసళ్లోలం అంత కారుగుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను గెలిపిస్తాం..

**-హామిని బోడబండ తండా, కొల్లాపూర్ మండలం**